చైనా, జపాన్ దిగుమతులపై సుంకాలు

న్యూఢిల్లీ : వాటర్ ట్రీట్‌మెంట్ కోసం చైనా, జపాన్ నుంచి దిగుమతి చేసుకుంటున్న రసాయనంపై భారత ప్రభుత్వం డంపింగ్ నిరోధక సుంకాన్ని విధించింది. దీని కింద రాబోయే ఐదు సంవత్సరాల పాటు టన్నుకు 986 డాలర్ల సుంకాన్ని వసూలు చేస్తారు. చైనా, జపాన్ నుంచి తక్కువ ధరకే రసాయనం లభిస్తుండడంతో దేశీయ పరిశ్రమ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో చౌక దిగుమతుల నుంచి దేశీయ పరిశ్రమకు రక్షణ కల్పించడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. 'ట్రిక్లోరో ఐసోసియాన్యూరిక్ యాసిడ్' అనే ఈ రసాయనంపై సుంకాన్ని విధించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన దర్యాప్తు విభాగం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ (డీజీటీఆర్) చేసిన సిఫారసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. చైనా, జపాన్ నుంచి పెద్ద ఎత్తున రసాయనం భారత్‌కు చేరుతోందని, దీనివల్ల దేశీయ పరిశ్రమ వద్ద దాని నిల్వలు భారీగా పేరుకుపోతున్నాయని డిజిటిఆర్ తెలిపింది. ఈ రెండు దేశాలు భారత్‌కు కీలక వాణిజ్య భాగస్వాములు. సుంకం విధించాలని డిజిటిఆర్ సిఫారసు చేసిన మూడు నెలల్లోనే ఆర్థిక మంత్రిత్వ శాఖ దాని అమలుపై నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

మాతృభాషతోనే జ్ఞానం

- కమ్యూనికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ అవసరం
- నోరి దత్తాత్రేయుడు రచించిన 'మంటాడు టు మ్యాన్ హ్యాటన్' గ్రంథావిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి– విజయవాడ అర్బన్

'మనం తీసుకునే ఆహారమే మెడిసిన్... వంట గదే ఫార్మసీ. సరిగ్గా అనుసరిస్తే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది. కేన్సర్ వస్తే డాక్టర్ వైద్యం చేస్తారు. రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు రచించిన 'మంటాడు టు మ్యాన్ హ్యాటన్' గ్రంథావిష్కరణ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్లో సోమవారం జరిగింది. ఈ గ్రంథాన్ని చంద్రబాబు ఆవిష్కరించి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మంటాడలో పుట్టి ప్రపంచాన్నే మెప్పించి, ప్రపంచానికే సేవలందించిన దత్తాత్రేయుడు తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన అదృష్టంతోపైకి రాలేదని, ప్రగాఢమైన సంకల్పంతో అంచంచలమైన విశ్వాసంతో ముందుకెళ్లారని వివరించారు. ఎన్‌టిఆర్ ఇదే జిల్లాలో సాధారణ కుటుంబంలో పుట్టి ఇలాంటి వ్యక్తి మళ్లీ పుడుతారా అనే స్థాయికి వచ్చారంటే అదొక చరిత్ర అని పేర్కొన్నారు. ఒక్కోసారి ఒక్కొక్కరి జీవితం మలుపు తిరుగుతుందని, దాన్ని అందిపుచ్చుకుంటే ఏ స్థాయికైనా వెళ్తారని అన్నారు. దత్తాత్రేయుడు వైద్య రంగంలో ఎన్నో అవార్డులు పొందారని, వీటి కంటే వైద్యం చేయించుకున్న పేషెంట్ల నుంచి వచ్చిన అభినందనలే ఆయన పెద్ద అవార్డుగా భావిస్తారని పేర్కొన్నారు. దత్తాత్రేయుడుని కేన్సర్‌పై ప్రభుత్వ సలహాదారుగా తీసుకుంటున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సౌండ్ ఎక్కువ పెట్టారని సంభాల్ ఇమామ్‌పై క్రిమినల్ కేసు

- మసీదు నుంచి లౌడ్ స్పీకర్ తొలగింపు

న్యూఢిల్లీ : 'అజాన్' సమయంలో నిర్దేశించిన పరిమితి కన్నా సౌండ్ ఎక్కువగా పెట్టారని ఆరోపిస్తూ సంభాల్‌లోని ఒక మసీదు ఇమామ్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. మసీదు నుంచి లౌడ్ స్పీకర్‌ను తొలగించి, దాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంభాల్‌లోని చాందౌసి ప్రాంతంలోని ఒక మసీదు ఇమామ్ హఫీజ్ షకీల్ షంసీపై ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి అభియోగాలతో క్రిమినల్ కేసు నమోదు చేశారు. మసీదు సమీప ప్రాంతంలో నివసించే వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాకుండా, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయడం గమనార్హం. కానిస్టేబుల్ జితేంద్ర కుమార్ తాను పెట్రోలింగ్‌లో ఉన్న సమయంలో మసీదు నుంచి పరిమితికి మించి శబ్దం వస్తున్న విషయాన్ని గుర్తించానని ఫిర్యాదులో తెలిపాడు. రంజాన్ ఉపవాసం చేస్తున్న ముస్లింలు హోలీ రోజున రంగులు చల్లుకోవడానికి ఇష్టపడకపోతే వారంతా ఇంట్లోనే ఉండాలని ఒక సీనియర్ పోలీస్ అధికారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో ఈ కేసు నమోదు కావడం గమనార్హం. కాగా, ఇలాంటి ఆరోపణలతో ఇమామ్‌లపై కేసులు నమోదు చేయడం ఉత్తరప్రదేశ్ పోలీసులకు ఇదే మొదటిసారి కాదు. పరిమితికి మించి సౌండ్ పెడుతున్నారని జనవరి 17లో ఇద్దరు ఇమామ్‌లపై కేసు నమోదు చేశారు.

కదిరి నరసింహస్వామి కల్యాణోత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించిన లోకేష్

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోవ రోజైన సోమవారం శ్రీదేవి భూదేవి సమేత నరసింహుని కల్యాణ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి మంత్రి లోకేష్, శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి హోదాలో నరసింహునికి పట్టువస్త్రాలు అందజేయాలని లోకేష్‌ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన పట్టు వస్త్రాలు సమర్పించారు. కదిరికి లోకేష్ రావడంతో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. దీంతో సాధారణ ప్రజలు కాస్త ఇబ్బంది పడ్డారు.

అమెరికాతో చర్చలకు సిద్ధమే.. : ఇరాన్

టెహరాన్ : తమ అణు కార్యక్రమం సైనికీకరణ గురించి మాత్రమే చర్చలు పరిమితం చేసినట్లైతే అమెరికాతో చర్చలు జరిపే అంశాన్ని పరిశీలిస్తామని ఇరాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ యుఎన్ మిషన్ ఎక్స్‌లో ఆదివారం ఒక పోస్టు పెట్టింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని సైనికపరమైన అవసరాలకు ఉపయోగించే అవకాశం వుందా అన్నదే చర్చల లక్ష్యమనుకుంటే దాని గురించి పరిశీలించడానికి సిద్ధమని ఆ పోస్టు పేర్కొంది. ఒబామా హయాంలో సాధించలేనిది, తమ హయాంలో సాధించామని చెప్పుకోవడానికే వారు ఇరాన్ శాంతియుత అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయాలనుకుంటే అటువంటి చర్చలు ఎన్నడూ జరగబోవని ఇరాన్ మిషన్ స్పష్టంచేసింది. శనివారం ఇరాన్ మతపెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అమెరికాతో చర్చలకు తిరస్కరించారు. ఇరాన్ క్షిపణి కార్యక్రమంపై, ఈ ప్రాంతంలో దాని ప్రభావంపై ఆంక్షలు విధించే ఉద్దేశంతోనే వారు ఆహ్వానించారని ఖమేని విమర్శించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT SANGAREDDY

O.S.NO. 475 OF 2023

Between:
Talari Ashok Kumar
...
Plaintiff
AND
1. Talari Ramulu and others
... Defendants

NOTICE

To,
1. Krishnamaraju Sangaraju S/o. Venkata Subba Raju, Age about : 60 Yrs, Occ: Private service, R/o.H.No: 2-50, Rachapalle, Koduru, Krishna Districr, Andhra Pradesh.

Sir,

Please take notice that the plaintiff filed the above Suit for declaration of title, mandatory injunction to dismantle the illegal structures raised over the suit schedule property and recovery of possession and consequential injunction against the defendants in respect of agriculture land bearing Sy.No. 15/E2/3 Admg. Ac. 0-01 Gts situated at Patelguda village, Ameenpur Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue summons to you and the above suit is posted on 17-03-2025 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above suit will be decided in your absence.

(By order of the court)

Sd/-
M. Narsimlu
Advocate
H.No. 12-198/A, Sri Nagar
Patancheru Town and Mandal,
Sangareddy District. 9440477482

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత సర్కార్ కా ఉద్యమ్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

గవర్నర్‌పేట బ్రాంచి : W 27-18-85
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) తనుబధి కనక వెంకట దుర్గాప్రసాద్ (ఋణగ్రహీత), తండ్రి : కన్నయ్య, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్‌టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **2) శ్రీమతి తనుబధి లలిత (సహ-ఋణగ్రహీత),** భర్త : తనుబధి కనక వెంకట దుర్గా ప్రసాద్, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్‌టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.

నేచర్ ఆఫ్ లిమిట్	రుణం (లక్షల్లో)	ది. 01-03-2025 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan (Loan Account) 014530100007958	Rs. 16,00,000/-	Rs. 3,28,108.36
Property Term Loan (Loan Account) 014530100042988	Rs. 30,00,000/-	Rs. 23,26,068.10
	Total	Rs. 26,54,176.46

ప్రాథమిక హామీ : శ్రీ తనుబధి కనక వెంకట దుర్గాప్రసాద్ మరియు తనుబధి లలిత గార్ల పేరిట ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, కొత్తపేట, మున్సిపల్ వార్డు నెం. 4, రెవిన్యూ వార్డు నెం. 3, బ్లాక్ నెం. 4, ఎన్‌టిఎస్ నెం. 1243, అసిస్‌మెంట్ నెం. 2324 & 2325, కొత్త అసిస్‌మెంట్ నెం. 25039, 25010, డోర్ నెం. 9-41-13 వద్దగల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** యెన్నేటి వరహాలరావు గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు – మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి – నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **Housing Loan & Property Term Loan ఖాతా క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి** (01451) వద్దనున్న మీ ఋణ బకాయిలను /వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 01-03-2025 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నవములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 01-03-2025 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 03-03-2025 ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత సర్కార్ కా ఉద్యమ్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో అప్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ ఈశ్వర్ టొబాకోస్, మేనేజింగ్ పార్టనర్/ఋణగ్రహీత: శ్రీ కంచేటి రమేష్ (మరణించినారు), ఫ్లాట్ నెం. 504, అంజనివిల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **2. శ్రీ కంచేటి రమేష్, మేనేజింగ్ పార్టనర్ (తనఖాదారు), చట్టరీత్య వారసులు: I) శ్రీమతి కంచేటి సుకుమారి,** భర్త: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **II) శ్రీ కంచేటి సూర్య తేజ,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **III). శ్రీ కంచేటి రాఘవేన్,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజనివిల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **3. శ్రీమతి కాంతామణి నాగ మౌనిక, (భాగస్వామి),** ఫ్లాట్ నెం.504, అంజనివిల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **4. శ్రీ కంచేటి రమేష్, మేనేజింగ్ పార్టనర్, (కో-అప్లిగెంట్/హామీదారు) చట్టపరమైన వారసులు: I). శ్రీమతి కంచేటి సుకుమారి,** భర్త: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **II). శ్రీ కంచేటి సూర్య తేజ,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **III). శ్రీ కంచేటి రాఘవేన్,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కంచేటి రమేష్ (మరణించిన), చట్టపరమైన వారసులు: శ్రీమతి కంచేటి సుకుమారి, భర్త: రమేష్, శ్రీ కంచేటి సూర్య తేజ, తండ్రి: రమేష్ మరియు శ్రీ కంచేటి రాఘవేన్, తండ్రి: రమేష్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-09-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-01-2022 & 28-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-09-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి: ఐటమ్-1: గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల, ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, 290.40 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ కంచేటి రమేష్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** పంచాయితీ బజారు, **పడమర:** జి.నరసింహ రావు గారి ఆస్తి, **దక్షిణం:** బి.నరేష్ గారి ఆస్తిలో మిగిలిన స్థలం, **ఉత్తరం:** బి.సీతారామయ్య గారి ఆస్తి, (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2377/2015, తేది: 16-03-2015) స్థలం యొక్క కోఆర్డినేట్స్-16.3335029, 80.3518687

తేది: 05.03.2025 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో ఋణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
ఋణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంకతంరాదురు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం.	ఋణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	శ్రీనివాసరావు చింతల మరియు ధనలక్ష్మి చింతల/ ప్రొప్రైటర్. శ్రీనివాసరావు చింతల ద్వారా ప్రాతినిధ్యం, హౌ.నం.1-3 కేతనకొండ కృష్ణ ఇబ్రహీంపట్నం-521180/ 068605011921 & 068655000016	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం ఎ.పి., కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం, కేతనకొండ గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.44 సబ్ డివిజన్ నం.44/2లో ఉన్న మూల్యాంకనం నం.2, బేరింగ్ డో.నం.1-4తో విస్తీర్ణం 267.0 చ.గ.లు. లేదా 223.246 చ.మీ.లు. ప్రస్తుతం చింతల ధనలక్ష్మి, భర్త. శ్రీనివాసరావు ఆధీనం క్రింద ఉన్న డాక్యుమెంట్ నం.1301/2011లో బేరింగ్ హద్దులు (కొలిచే ఏరియా 267 చ.గ.లు. ఉత్తరం : ప్లాట్ నం.68, దక్షిణం : ప్లాట్ నం.70 ఆస్తి, తూర్పు : ఇతరుల స్థలం, పడమర : రోడ్డు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 మార్చి, 2025	11.06.2024 Rs. 1,45,83,236/-	కంచికచర్ల మరియు విజయవాడ

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావున సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : మార్చి 11, 2025, ప్రదేశం : కంచికచర్ల మరియు విజయవాడ **సంతకందారు, అధికృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున**

బహిరంగ ప్రకటన

ICICI Bank — **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

క్రింద ఋణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ బహిరంగ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	కె పి ఆర్ సీ ఫుడ్స్, కె వి పోతురాజు మరియు కెవి ప్రియాంక/ ప్రొప్రైటర్. కోట వెంకట పోతురాజు ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.7-286, మెరక గౌడపాలెం కోదూరు గ్రామం ఎపి కృష్ణ-521328/ 795105500189	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కృష్ణాజిల్లా, కోదూరు గ్రామం మరియు మండలం వద్ద బిల్డప్ ఏరియా 484 చ.అ.లు. తో ఎన్‌వై.నం.592-15 లో ఆర్‌సిసి భవనం యొక్క ఆ డో.నం.8-30 (కొత్త) , (పాత నం.7-286) కొలిచే ఏరియా